

ఖానాపూర్‌రూరల్ : రాజురా నుంచి కేటీఆర్ సభకు తరలివెళ్తున్న నాయకులు



కడెం : నిర్మల్‌కు వెళ్తున్న నాయకులు

# కేటీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు


కడెం, అక్టోబర్ 4 : నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సభకు ఖానాపూర్ నియోజకవర్గంలో పలు మండలాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ప్రత్యేక వాహనాల ద్వారా జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ నిర్మల్‌కు తరలి వెళ్లినట్లు ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, పార్టీ మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.



దస్తురాబాద్ : కేటీఆర్ సభకు బయలుదేరిన ప్రజాప్రతినిధులు,నాయకులు

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 4 : ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభకు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు. మండలంలోని 24 గ్రామాల నుంచి ఆయా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నేతల అధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. చిన్నం రవి, పులివేని సత్యనారయణ, చిలివేరి మల్లేశ్, గుమ్ముల లింగన్న, గడ్డం శ్రీనివాస్, సిరిపురం మహేశ్, నర్సింగ్, బల్గం రమేశ్, ఎర్రన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌రూరల్ : మస్కాపూర్ నుంచి కేటీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్,అక్టోబర్ 4 : మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద వాహనాల్లో బయలు దేరి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

# వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



దస్తురాబాద్ : వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

దస్తురాబాద్, అక్టోబర్ 4 : వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత అని డీఆర్వో సిద్ధార్థ పేర్కొన్నారు. మండల కేంద్రంతోపాటు ఆకొండపేటలో రెండో రోజు బుధవారం వన్యప్రాణుల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సంద ర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అటవీ, వన్యప్రాణుల రక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణే ధ్యేయంగా అటవీ శాఖ ముందుకు సాగుతుందన్నారు. వన్య ప్రాణులకు హాని కలిగించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆకొండపేట చెరువులో ట్రెక్కింగ్‌ను నిర్వహించి,పక్షులను తిలకించారు. ఎఫ్‌బీవోలు, బేస్ క్యాంపు సిబ్బంది, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

**కడెంలో..**

కడెం, అక్టోబర్ 4 : వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం కడెం మండలం ఉడుంపూర్ రేంజ్ అధికారులు పక్షుల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉడుంపూర్ బీట్ పరిధిలోబైనక్యూలర్ ద్వారా పలు రకాల పక్షులను గుర్తించి, వాటి సంరక్షణపై ఎఫ్ఆర్వో శంకర్ సిబ్బంది వివరించారు. వారోత్సవాలను 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిప్యూటీ రేంజ్ అధికారి ప్రకాశ్, ఎఫ్ఎస్వోలు, ఎఫ్‌బీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రామ్నేర్ శిబిరాన్ని విజయవంతం చేయాలి



కరపత్రాలను విడుదల చేస్తున్న బౌద్ధ ఉపాసకులు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 4 : జిల్లా కేంద్రంలోని అశోక్ బుద్ధ విహార్, కైలాస్‌నగర్‌లో ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రామ్నేర్ శిబిరాన్ని వియజవంతం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుండే సంతోష్ కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రచార కరపత్రాలు విడుదల చేశారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు గాయక్‌వాడ్ భారత్, ప్రదీప్, దివ్య, అంజలి, సత్యభామా, పంచశీల, జ్ఞాన్‌బాయి, దృపతాబాయి, రమాబాయి, వైశాలి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ



గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ మోహిద్‌తో గ్రామస్తులు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 4 : మేడంపల్లి గ్రామంలో బుధవారం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎంపీపీ మోహిద్ భూమి పూజ చేశారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, గ్రామ సర్పంచ్ గూగ్లావత్ రాజేందర్, ఎంపీటీసీ జంగిలి స్వప్న, శంకర్, ఆకుల వెంకగౌడ్, మాజీ జడ్పీటీసీ రాము నాయక్, కార్యదర్శి రంజీత్, బక్కశెట్టి వెంకట్రాములు, ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు అడ్డగూరి ప్రభాకర్

# నూతన ఉపాధ్యాయులకు సన్మానం

దస్తురాబాద్, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు టీ గంగాధర్ నూతన ఉపాధ్యాయులు జొన్నల రవీందర్, బచ్చు శ్రీనివాస్, జీ రవీందర్‌ను విశ్రాంతి ఉపాధ్యాయుడు అడ్డగూరి ప్రభాకర్ శాలువాలు కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ తిరుపతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా విడుదల



జాబితాను విడుదల చేస్తున్న తహసీల్దార్

దస్తురాబాద్, అక్టోబర్4 : మండలంలోని 20 పోలింగ్ బూత్ ల్లో 12,637 మం ది ఓటర్లు ఉన్నారని తహసీల్దార్ ఎండీ జాకీర్ తెలిపారు. తహసీల్ కార్యాలయంలో బుధవారం ఆయన తుది ఓటరు జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాను బీఎల్వోలకు అందజేసినట్లు తెలిపారు. ఓటర్లు పేర్లు సరిగా ఉన్నాయో లేవో చూసుకోవాలని సూచించారు. అత్యధికంగా దస్తురాబాద్‌లో 1984 మంది ఓటర్లు, అత్యల్పంగా ఎర్రగుంటలో 253 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.

# ఘనంగా రుషి పంచమి ఉత్సవాలు ప్రారంభం



సంప్రదాయ దుస్తులతో నృత్యం చేస్తున్న మథురా(లభాన్)కులస్తులు

ఇంద్రవెల్లి, అక్టోబర్4 : ఇంద్రవెల్లి పరిధిలోని అందునాయక్‌తండాలో జ్వాలాముఖీదేవి, కాళుబాబా, పాచుబాబా ఆలయ ఆవరణలో రాంసింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో రుషి పంచమి ఉత్సవాలను మథురా(లభాన్)సమాజ్ కులస్తుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ప్రారం భించారు. ఉత్సవాలకు రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి తరలివచ్చిన మథురా(లభాన్)సమాజ్ కులస్తులు యువకులు, మహిళలు వేర్వేరుగా సంప్రదాయ నృత్యాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జ్వాలాముఖీదేవి, కాళుబాబా, పాచుబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాంసింగ్‌బాబా, చోపాడే బద్దుసింగ్, పడ్వాల్ గోపాల్‌సింగ్, గేబి సింగ్, రాజునాయక్, చందర్‌సింగ్, గోపాల్ నాయక్, రామ్‌సింగ్, షేర్‌సింగ్, కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 4 : ఆదిలాబాద్‌లోని అశోక్ బుద్ధ విహార్ ప్రాంగణంలో ఈ నెల 6న నిర్వహించనున్న అశోక్ ఫంక్షన్ హాల్ నిర్మాణ భూమి పూజను విజయవంతం చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడే సోన్‌కాంబ్లే మనోహర్ కోరారు. బుధవారం అంబేద్కర్ చౌక్‌లో కరపత్రాలను జిల్లా కమిటీ నాయకులతో కలిసి విడుదల చేశారు. భీంరావ్, దాదాసాహెబ్, అంబాజీ, వాగ్మారే కామ్‌రాజ్, దత్తా, ఉత్తం, గంగన్న, రాజ్‌వర్ధన్, దిలీప్‌మోరే, సునీల్, దీపక్, సుద్ధోధన్, విక్రమ్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.